# సామ్రాట్ అశోక

శ్రీశార్వరి



# సామ్రాట్ అశోక

శ్రీశార్వరి

ప్రచురణ

**మాస్టర్ యోగాశ్రమం**

# SAMRAT ASOKA

*by "Sri Sarvari"*

Editor : Dr. Vaasili Vasanta Kumar

First Edition : November, 2012

Price : Rs. 150/-

Published by
**MASTER YOGAASHRAM**
Plot 89, Krishna Enclave, M.D. Farm Road,
Tirumalagiri, SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 0094
Cell : 9010408193

Title Design by
**ANU JAY VOOTLA**

**YOGAALAYA**
Plot No. 90, Krishna Enclave, Tirumalagiri,
SECUNDERABAD - 500 015.
Phone : (040) 2779 6676, 93 93 93 39 46
www. yogaalaya.org www.yogalaya.in
E-mail : drvaasili@yahoo.co.in

# సామ్రాట్ అశోక లో ...


| | | |
|---|---|---|
| 1. | ప్రణయాంకురం | 9 |
| 2. | అంతరంగ మంత్రాంగం | 15 |
| 3. | గాండీవం సాక్షిగా ... | 24 |
| 4. | సమర సంరంభం | 32 |
| 5. | సతీ సహగమనం | 47 |
| 6. | ఉషఃకిరణాలు | 58 |
| 7. | పండిత సదస్సు | 70 |
| 8. | పాటలీపుత్ర | 79 |
| 9. | తిరుగుప్రయాణం | 85 |
| 10. | ప్రియదర్శి | 92 |
| 11. | సాంచీ ప్రస్థానం | 98 |
| 12. | గాంధర్వం తంతునా ... | 106 |
| 13. | సంస్కరణలు | 111 |
| 14. | మహారాజు మనోవేదన | 116 |
| 15. | సుమనోహరం | 123 |
| 16. | మరణాంతకం | 127 |
| 17. | అజామిళుడు : అసంధిమిత్ర | 144 |
| 18. | చిగురించిన అశోకం | 156 |
| 19. | అగ్ని తర్పణం | 162 |
| 20. | మహేంద్ర : సంఘమిత్ర | 170 |
| 21. | ఒక పూవు : రెండాకులు | 176 |
| 22. | క్షేమ వనం | 184 |
| 23. | బౌద్ధం నీడలోకి ... | 194 |
| 24. | కళింగ మేఘాలు | 200 |
| 25. | ప్రణయతంత్రం | 212 |
| 26. | కళింగ సంగ్రామం | 217 |
| 27. | యుద్ధానంతరం | 223 |



*Like the foot print of every living being*
*fits in the foot print of the elephant*
*So, the essence of every religion fits*
*within the Dharma of the Buddha!*

# సామ్రాట్ అశోక

## 1. ప్రణయాంకురం

***"ఈ ముద్దు గుమ్మలలో నా 'రాణి' కాదగిన వారెవరు?"***

*అంటూ ఆలోచనలో పడ్డాడు ఇరవై వసంతాల నవయవ్వనుడు అశోకుడు.*

*కావడానికి రాజకుమారుడే అయినా, ఇప్పుడు అశోకుడు ఒక ఆశ్రమంలో.*

*విద్యార్థి రాజకుమారుడు అనిపించడం లేదు.*

పదిమంది వయసొచ్చిన అమ్మాయిలు వన విహారానికి వచ్చారు.

అది రాజకుటుంబాలకు పరిమితమైన ఉద్యానవనం. రాజోద్యానం.

వచ్చినవారు అమాత్యుల పిల్లలు, రాజోద్యోగుల పిల్లలు.

చూచినవాడు రాజకుమారుడు మనసులోని మాటపైకి అనగానే అమ్మాయిలు ఒక సుందరిని ముందుకు తోశారు **'ఇదిగో నీ రాణి'**.

అనుకోకుండా చేతికి చిక్కిన అమ్మాయిని అడిగాడు.

**"ఆరణీ! నువ్వా? నన్ను ప్రేమిస్తావా, నా రాణీ"** అని సరసమాడాడు.

"నిన్ను? నేను ప్రేమించడమా? అసంభవం!" అన్నది చిన్నది చిరాకుగా.

అశోకుని మొహం చిన్నబోయింది అవమానంతో.

"నిన్ను నా పట్టపు రాణిని చేస్తాను ఆరణీ!"

"నువ్వసలు రాజువైతే గదా, నన్ను రాణిని చేయడానికి?"

"నేనే మహారాజుని. కాబోయే చక్రవర్తిని నేనేలే!" అన్నాడు.

"కలలు కంటున్నావా? నీ అందాన్ని నేను భరించలేను గానీ, నన్నొదులు" ఆరణి అశోకుని కౌగిలి విడిపించుకుని దూరంగా పారిపోయింది.

"మనిషి గుండె నిండా ప్రేమ, హృదయంలో సౌందర్యం ఉంటే సరిపోవు రాకుమారా! చూడటానికి అందంగా, ఠీవిగా ఉండాలి. అవి నీలో లేవు."

"నన్ను ప్రేమించలేవా?"

"నేను యువరాజుకి మనసిచ్చాను రాకుమారా. పెళ్లి చేసుకుంటే సుమన్‌నే చేసుకుంటా. ఎప్పుడూ నా జోలికి రాకు. నీకూ, నీ ప్రేమకూ నమస్కారం." అని మిత్రబృందంతో విసవిస ఉద్యానవనం దాటి వెళ్లిపోయింది ఆరణి.

నిజమే! అశోకుడు రాజకుమారుడే అయినా అందగాడు కాదు, రసికుడు కాదు.

★ ★ ★

అవమానభారంతో ఆశ్రమానికి తిరిగివచ్చిన అశోక రాకుమారుడు ముభావంగా ఉండడాన్ని గుర్తించాడు గురువుగారు. ఆచార్య కుల్లకుని ప్రియశిష్యుడు అశోకుడు. చక్రవర్తి బిందుసారుడు వెతికి మరీ కుల్లకుని గురువుగా ఎన్నుకుని అశోకుని ఆశ్రమానికి పంపాడు. అశోకుని అంతఃపురానికి దూరంగా ఉంచడం లోని ఆంతర్యం గురువు ద్వారా రాజకీయ, సామాజిక విద్యలు నేర్చుకుంటాడని కాదు. అంతఃపురంలోని అసూయలకు, చీత్కారాలకు అతనిని దూరం చేయాలని బిందుసారుని అభిమతం. పెద్దకొడుకు యువరాజు సుమన్‌కి అశోకునికి పడదు. వారిద్దరినీ దూరదూరంగా ఉంచడం బిందుసారుని అభిమతం. యువరాజు సుమన్‌ది విలాస జీవితం. యువరాజు హోదాలో సుఖాలు మరిగాడు. అశోకుడైనా రాజనీతిజ్ఞుడు అయితే బాగుండునని చక్రవర్తి ఆశ. ఆశ్రమంలో చేరిన తర్వాత అశోకుడు రాజమందిరానికి వెళ్లడం మానుకున్నాడు. ఆశ్రమ జీవితంలో వ్యసనాలకు, సుఖాలకు తావుండదు.

పులిలా ఉండే అశోకుడు పిల్లిలా మారాడు. గురువుగారికి అనుమానం వచ్చింది.

"ఏమిటి అశోకా. ఏమిటి విశేషం! అంత నీరసించావేం?"

"గురుదేవా! నా చదువు పూర్తి అయింది కదా! రాజు కాలేని వాడికి అర్థశాస్త్రంతో పనేమిటి! మీరు నేర్పిన చదువు నాకు పౌరోహిత్యానికి తప్ప

మరెందుకూ పనికిరాదు. ఒక్క అమ్మాయీ నన్ను ప్రేమించదు? ఇంకెందుకు? సెలవిప్పించండి. హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసుకుంటాను."

"తపస్సు చేస్తే రంభా, ఊర్వశులు వచ్చి ప్రేమిస్తారా అశోకా?"

"నాకంత అదృష్టం కూడానా గురుదేవా!"

"రాచపుటక పుట్టి అనదగిన మాట కాదయ్యా అది. నీ జాతకంలో మహారాజ యోగం ఉంది కాని, సన్యాసి యోగం లేదు. బెంగపడకు."

"నేను రాజు కావడానికి అనర్హుడిని. ఒక మంత్రికూతురి ప్రేమకూ అనర్హుడిని. ఇంకెందుకు గురువర్యా! ఈ ఆశ్రమ సేవ?"

"నీకేం అశోకా! నీలో శివాంశ ఉంది. శివుని అనుగ్రహం నీకుంది. నీది ఉత్త రాజయోగం కాదయ్యా మహారాజ యోగం."

"మహారాజు కావడానికి నేను యువరాజును కాను గురుదేవా. నాకేదైనా మంత్రం ఉపదేశించండి. అందుకూ నాకు అర్హత లేదంటారా? అవును కదూ మా పితామహుడు మౌర్యచంద్రగుప్తుడు శూద్రుడైతే, నేనూ శూద్రుడినే గదా."

"అపచారం నాయనా! ఎవరూ శూద్రులు కారు. తండ్రి క్షత్రియుడు తల్లి బ్రాహ్మణి అయినప్పుడు పుట్టిన వాడు శూద్రుడెలా అవుతాడు? అయితే 'రాజర్షి' అవుతాడు. క్షత్రియరక్తం పంచుకు పుట్టినవాడు సవర్ణుడు కాకపోవచ్చు గాని 'అవర్ణుడు' మాత్రం కాడు. 'సువర్ణు'డవుతాడు."

అశోకుని మనస్సు శాంతించలేదు. ఏదో న్యూనతాభావం మనసును తొలుస్తోంది. కారణం ప్రేమ తిరస్కారమా!

ఆచార్య కుల్లిక దీర్ఘంగా ఆలోచించాడు.

★ ★ ★

పాటలీపుత్ర నుండి బుద్ధగయకు వెళ్లే రాచమార్గం ప్రక్కన తమ ఆశ్రమం. ఆశ్రమం ప్రక్కనే ఉన్న పర్వతంపైకి శిష్యుని వెంటబెట్టుకుని వెళ్లాడు గురువు.

చైత్రమాసం కావటం వల్ల ప్రకృతి రమణీయంగా ఉంది.

"అశోకా! ఈ సుందర ప్రకృతిని చూస్తే నీకేమనిపిస్తోంది?"

"అందంగా లేకపోవడం ప్రకృతి శాపం గురూజీ."

"నీవు చెప్పేది బాహ్యసౌందర్యం గురించి! హృదయ సౌందర్యం మాటేమిటి? శూన్యం నుండి సృష్టి ఏర్పడింది గదా. సృష్టించబడిందే ఇంత

అందంగా ఉంటే శూన్యం మరెంత అందంగా ఉండాలి! అసలు సౌందర్యం అంతా శూన్యంలోనే ఉంది. అందంలో ఆనందం ఉండదు అశోకా! రసానందంలో అసలైన సౌందర్యం ఉంటుంది."

"వేదాంతం నాకు అర్థం కాదు గురుదేవా."

"సృష్టికి కారణం ఏమిటంటావ్?"

"జీవం గురువర్యా."

"జీవానికి మూలం."

"చైతన్యం."

"ఆ చైతన్యం నీలో పుష్కళంగా ఉంది. చైతన్యానికి మరో పేరు బ్రహ్మం. బ్రహ్మం అంటే ఈశ్వరీయత."

"మనలో ఉన్న జీవం, సృష్టికి ఆధారమైన జీవం ఒక్కటేనంటారా?"

"కాదు కుమారా! సర్వజీవుల చలనానికి హేతువు 'ఆత్మ' శక్తి. అదే ఆధ్యాత్మికత్వంగా అభివ్యక్తం అవుతుంది. అదే బ్రహ్మం. ఆత్మ ప్రస్థానం బ్రహ్మం దిశగా. చివరకు మిగిలేది అందం కాదు ఆత్మ. మరణం లేనిది ఆత్మ ఒకటే. అన్ని జీవులలో ఉండేది ఆత్మ కనుక మహాత్మా సర్వభూతాత్మా అన్నారు. ఆత్మను తెలుసుకోవడమే జ్ఞానం."

"గ్రహాలు, గోళాలు, దేవుళ్లు అన్నీ మాయ అంటారా! గురుదేవా?"

"శాశ్వతం అయింది బ్రహ్మం ఒక్కటే అశోకా. అందుకే 'తత్వమసి' అంటారు. 'తత్ త్వం అసి' ఆత్మ పరమాత్మగా ఎదగడం పరమార్థం. బ్రహ్మంలో లీనం కావడం ఆత్మతత్వం."

"మరి బ్రాహ్మణ, క్షత్రియ లాంటి వర్ణభేదాల మాటేమిటి?"

"అవి సామాజిక భేదాలు. జగమే మాయ అయినపుడు ఈ వర్ణాలు అన్నీ మాయా కల్పితాలు."

"మాయ నుండి బయటపడడం సాధ్యమా గురుదేవా?"

"మనలో ఆత్మశక్తి ఏర్పడితే మాయను ఛేదించవచ్చు. ఏ మాయ జ్ఞానికి అడ్డు రాదు. జ్ఞానం లేని మానసిక శక్తులు మాయ క్రిందికే వస్తాయి. ఆ

మాయవల్లనే మనిషిలో స్వార్థం ఏర్పడుతుంది. స్వార్థం వల్ల అసూయ ఏర్పడుతుంది. అసూయ కారణంగా క్రోధం తలెత్తుతుంది.”

కుల్లికుడు తన తాత్విక విశ్లేషణ అశోకునిపై ఎంతగా పని చేస్తోందో గమనించాడు.

“సూర్యోదయంతో చీకట్లు తొలగిపోయినట్లయింది ఆచార్యా నా మనస్సు.”

“జ్ఞానానికి తోడు విచికిత్స అవసరం అశోకా. విచికిత్స అంటే స్వయం నిర్ణయం.”

“అందరిలో ఉండేది ఆత్మ అయినపుడు, ఆత్మకు మరణం లేనపుడు ఈ చంపుకోడాలు, నరుక్కోడాలు ఎందుకు గురుదేవా?”

ఆచార్య కుల్లిక సంతోషించాడు. అతని కళ్లలో కాంతి.

“అశోకా! నీలో శివాంశ ఉంది. శివుడే బ్రహ్మం. నీకు నేను మార్గం చూపిస్తాను. నా గురువు చాణక్య. ఆయన పంతం పట్టి చంద్రగుప్తుని చక్రవర్తిగా తీర్చిదిద్దాడు. ఇది నా ప్రతిజ్ఞ. నిన్ను చక్రవర్తిని చేయడం నా ఆశయం. ఇదే శివుని మీద ఆన.”

అశోకుడు దీర్ఘంగా నిశ్వసించాడు.

“నాన్నగారి తర్వాత మహారాజు అయ్యే అర్హత సుమన్‌ది ఆచార్యా.”

“యోగ్యత నీది అశోకా. వారసత్వాన్ని మించింది ప్రేమాభిమానం.”

“నాన్నగారే చిరకాలం మహారాజుగా ఉండాలని నా ఆశ.”

అంతా ఈశ్వరేచ్ఛ! శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు.

పర్వతశిఖరం నుండి చూస్తే అటు హిమాలయాలు, ఆపైన కైలాస శిఖరం. ఇటు గంగ, స్వర్ణ నదులు. సుదూరాన తక్షశిల, సింధు, ఉజ్జయిని, ఇటు మగధ. వాటి వైపు తదేకంగా చూడసాగాడు అశోకుడు.

భుజబలం, అహంకారం, స్వార్థం. వీటిలో బిందుసారుని బంధించేవి ఏవి? మహారాజుకు నాపై ప్రేమ లేదు, కనికరం లేదు, సానుభూతి లేదు.

“గురువర్యా! మా సుమన్‌లో స్వార్థం తగ్గదంటారా?”

"అశోకా! సుమన్ అమాయకుడు. అతను బ్రాహ్మణ పక్షపాతి. వాళ్లు ఆడించినట్లు ఆడతాడు. చెప్పినమాట వింటాడు. అనమన్న మాట అంటాడు. అతనికి స్వతంత్రం లేదు. వ్యక్తిత్వం లేదు. పైగా దైవం తనని కాపాడుతుందని, పురోహితుల వల్ల తనకు మంచి జరుగుతుందని పిచ్చి నమ్మకం."

"మీ అభిప్రాయం ఏమిటి సుమన్ విషయంలో."

"అభిప్రాయం అంటేనే పక్షపాతం."

"ఇంతటి మహారాజ్యానికి, చంద్రగుప్త మహారాజు పాలించిన దేశానికి సమర్థుడు మహారాజు కావాలంటారా? లేదా?"

"నీవన్నది నిజమే కుమారా."

"సుమన్ యువరాజే కాని, సమర్థుడు కాదు. నాకు పాలించే శక్తి లేదంటారా?"

"నీ మనసు నాకు తెలుసు అశోకా. కాదని అనలేను. అని సమర్థించనూ లేను. వారసత్వం ప్రధాన అర్హత కదా."

అంతలో అకస్మాత్తుగా చినుకులు పడ్డాయి. చివికి చివికి ఉరుములు మెరుపులు. అంత వర్షంలోనూ అశోకుడు కదలలేదు. వర్షంలో తడుస్తూ ఉన్నాడు. కుల్లికుడు వర్షానికి తడిసి, చలికి వణికిపోయాడు.

అశోకుని పట్టుదలకు, నిశ్చలతకు జోహారు అనుకున్నాడు.

కుర్రవాడు అనుకున్నది సాధిస్తాడు. గుండెబలం ఉన్నవాడే దండి మగడు.

దగ్గరగా వెళ్లి అశోకుని భుజం మీద చేయివేసి 'పద పోదాం' అన్నాడు.

ఇద్దరు అటు గయ దిక్కుగా కొండ దిగి ఆశ్రమం చేరారు.



# 2. అంతరంగ మంత్రాంగం

**రా**జభవనం ఎదుట రాజవీధి ...

అశోకుని తమ్ముడు తిష్య మహారాజు ఆజ్ఞానుసారం ఆశ్రమానికి బయలుదేరాడు. వెంటనే రమ్మని అశోకునికి కబురందింది. తిష్య అన్నగారికి, గురువు గారికి స్వాగతం చెప్పడానికి బయలుదేరాడు. తక్షశిలలో తిరుగుబాటు వార్త తిష్య అన్నగారి చెవినవేశాడు.

'పాపం శమించుగాక' అనుకున్నాడు అశోకుడు. 'మంచిది' పైకి అన్న మాట. ఎక్కడ పాటలీపుత్ర? ఎక్కడ తక్షశిల? అక్కడ తిరుగుబాటు అణచడం మాటలు కాదు. అంతదూరం ప్రయాణమూ కష్టమే. ప్రజలు తిరుగుబాటు చేస్తే సైన్యంతో అణచడం అసాధ్యం.

"ఏదో జరగబోతున్నదని నాకు అనిపిస్తోంది. ఈ తిరుగుబాటు వెనుక యవనులున్నారని నా అనుమానం. పైగా అంతా కొండజాతుల వాళ్లు. మహారాజైతే వారికి యమలోకం చూపిస్తారు. మీరేమంటారు ఆచార్యా."

"మ్లేచ్ఛ దేశాలలో పుట్టటమే మహాపాపం. వాళ్లతో యుద్ధమా?"

**రాజమందిరం చేరగానే అశోకుడు సరాసరి అంతఃపురానికి వెళ్లాడు.** రాచరిక రహస్యాలు అంతఃపురాలలో పురుడు పోసుకుంటాయన్నది సత్యం.

ముందుగా వెళ్లి తల్లి సుభద్రను కలిసి ఆశీస్సులు పొందాడు. చాలా ఏళ్లయింది అమ్మను చూచి.

'వచ్చావా తండ్రీ! ఎట్లావున్నావురా బాబూ! అమ్మను మరచిపోయావా!' ఆప్యాయంగా పలకరించి కొడుకును ముద్దాడింది. యోగక్షేమాలు అడిగింది. సుభద్ర బ్రాహ్మణి. బంగారువర్ణ శరీరం. యవ్వనంలో గొప్ప సౌందర్యవతి. బిందుసారునికి అప్పటి ముద్దుల రాణి. అంతఃపురం చేరాక, అసూరంపశ్య అందానికి మెరుగులు దిద్దుకుంది. ఆమె అందచందాలలో ఒక వంతు కూడ అశోకునికి దక్కలేదు.

"బాగున్నానమ్మా! నాన్నగారు పిలిపించారు. తక్షశిలలో ఏవో గొడవలట."

అంతలో సుమన్ తల్లి గోపాలీ వచ్చింది.

"ఏమయ్యా సుందరాంగా ఎట్లా ఉన్నావు? తక్షశిలలో అల్లర్లయితే వచ్చి నువ్వేం చేస్తావు? యువరాజు సుమన్ ఉన్నాడు. తను వెళ్లి సర్దుబాటు చేస్తాడు. కుర్రవాడివి నీవల్ల ఏమవుతుంది?" ఆమె మాటల్లో వ్యంగ్యం ఎత్తి పొడుపు.

"పురోహితుల్ని వెంటబెట్టుకుపోయి మంత్రాలు చదివితే కాదమ్మా! అక్కడ వారిని లొంగదీయడం సుమన్ వల్ల కాదు."

హర సున్నితంగా అందించింది. హర బిందుసారుని చిన్నభార్య.

తన కొడుకును చులకన చేసినందుకు గోపాలికి కోపం వచ్చింది.

"అవును. నీకు సుభద్ర అంటే ఇష్టం. చుప్పనాతి గుణం. సుమన్ మహారాజు పెద్ద కొడుకు. యువరాజు. మరచిపోకు తల్లీ. రేపటి మహారాజు తనే కదా. తనని కాదనే హక్కు ఆ సుభద్రగారికీ, నీకూ లేదు. చివరకు ఆ దేవుడికి లేదు కాదనే హక్కు. తెలుసుకో" అని గోపాలి కోపంగా మందిరం నుండి వెళ్లిపోయింది.

వడగళ్ల వాన తగ్గింది. మాటల హోరు తగ్గింది. నిజానికి మహారాజుకీ సుమన్ తన కళ్ల ముందు ఉండడమే ఇష్టం. చేతికి అందివచ్చిన కొడుకు. కాకపోతే సుమన్ శృంగార ప్రియుడు. అదే నచ్చదు. ఎప్పుడు పది మంది అమ్మాయిలు ఉండాలి ప్రక్కన. నర్తకీమణులు ఉండాలి పక్కలో.

హర తన మనసులోని మాట అనేసింది.

"మహారాజుగారు అశోకుని పంపడమే మంచిదనిపిస్తుంది."

"అదే మంచిదిలే అక్కా. శత్రు మూకల్ని చీల్చి చెండాడగలడు."

జాలిని బిందుసారుని ముద్దుల భార్య. అశోకుడు ఆమె వైపు తీవ్రంగా చూచాడు. ఆమె తల వంచుకుంది.

"పాపం సుమన్ లేకపోతే నీకు తోచదుగా" అన్నది హర కన్నుగీటుతూ. అంతఃపురంలో అందరికీ తెలిసిన రహస్యం. జాలిని రహస్యంగా సుమన్‌ని కలుస్తుందని. అప్పుడప్పుడు సుమన్ బాహాటంగానే జాలిని మందిరానికి వస్తుంటాడు. ఆ విషయం సుమన్ తల్లికీ తెలుసు. ఏదో చిన్నతనంలే అనుకుంటుంది.

★ ★ ★

**రాజమహల్‌లో బిందుసారుడు మంత్రులతో సమావేశమైనాడు.** ఆ ప్రక్కన ధర్మశాలలో పురోహితులు యజ్ఞం నిర్వహిస్తున్నారు. హోమ క్రియలు పూర్తయిన తర్వాత ఆస్థాన జ్యోతిష్కులు పంచాంగం విప్పి గ్రహగతుల్ని గుణించి జాతకాలు చెప్పారు.

"అసలే తక్షశిల సమస్యాత్మక నగరం మహారాజా. అవతల బాక్ట్రియా, ఇరాన్‌ల ఆధిపత్యం. గ్రహాలను బట్టి చూస్తే మెసడాపొటేమియా, యవనుల ప్రమేయం కూడా ఉన్నదనిపిస్తుంది. తమరు ఏమంటారు మహామంత్రీ!"

ఆరుడ ప్రధానామాత్యులు.

"మగధ పరాక్రమం రుచిచూస్తారు. కానివ్వండి."

"సైన్యాధ్యక్షుడెవరు? ఎవరు యుద్ధాన్ని నిర్వహించేది?"

"యువరాజు సుమన్ కదా మహారాజా!"

"సుమన్‌కి అంత ధైర్యసాహసాలు ఉన్నాయనుకోను."

"మంచి సలహాదారుల్ని తోడుపంపితే సరి మహారాజా".

"సలహాలు వింటూ కూర్చుంటే యుద్ధం చేసేది ఎవరు?"

ఒక చాదస్తపు బ్రాహ్మడి సందేహం.

బిందుసారుడు వెంటనే స్పందించాడు. "ఎవరిని పంపాలో నిర్ణయించేది నేను. మీ జాతక చక్రాలు గ్రహాలు కాదేమో. అశోకుని పంపడం బావుంటుంది. తనకు సైన్యంతో బాగా పరిచయం ఉంది. పైగా సమర్థుడనిపిస్తాడు."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Samrat+Ashoka**

* * *